జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 28 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 4


## ఘనంగా హనుమాన్ చాలీసా విశ్వశాంతి విరాట్ పారాయణం





*చంద్రుగొండ, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:*

కొత్తగూడెం విద్యానగర్ ఈకే విద్యాలయ ప్రాంగ ణంలో జరిగిన హనుమాన్ చాలీసా విశ్వశాంతి విరాట్ పారాయణం ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. సుమారు 1000 మంది భక్తులు పాల్గొనగా ఉదయం ఐదు గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు కార్యక్రమాలను అత్యంత ఉత్సా హంగా నిర్వహించారు. ప్రజలంతా ఆయురారోగ్యా లతో ఉండాలని పూజలు నిర్వహించారు .అనంతరం ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, డిఎస్పి అబ్దుల్ రహమాన్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ హాజర య్యారు. ఈ కార్యక్రమాలను హనుమత్ ఉపాసకులు జె చిరంజీవ, చలం ,రవికాంత్, బివి స్ఎన్ఎల్ రామచంద్రరావు, హనుమంతరావు, నిర్వహించగా సాబీర్ భాష, జీవీకే మనో హర్ ,నాగ సీతారాములు, రంగా కిరణ్, శివరాంజి, శివరామకృష్ణ, డాక్టర్ విజయకు మార్, సత్యసాయి సేవా సమితి సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.



# అందని ద్రాక్షగా వైద్యం

## పడకేసిన పారిశుధ్యం...

*చర్ల, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:*

చర్ల మండల కేంద్రంలో లక్ష్మీ కాలనీ పంచాయతీ, కందిపాడు గ్రామంలో సుమారుగా ఆదివాసి 50 కుటుం బాలు కలవు. ప్రతి కుటుంబంలో జ్వరం బాధితులు ఉన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జ్వరం వస్తుంది, తగ్గుతుంది. ప్రాణాలు కూడా కోల్పోతున్నారు ప్రజలు. అయినా కూడా పట్టించుకునే నాధుడే లేరు. మెడికల్ క్యాంపులు పెట్టిన తూతు మంత్రం గానే వ్యవహరిస్తున్న అధికా రులు. విష జ్వరాలు వచ్చి కాళ్ళ వాపులు, నడవలేక ఇబ్బంది పడు తున్న ఆదివాసులు. మంచినీటి వల్ల వస్తున్నాయా అనేది తెలియదు. లేక అపరిశుభ్రత వలన వస్తున్నాయా అనేది అధికారులు తెలియజేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మిషన్ భగీరథ పైపులు వేసినా కూడా కొంత మందికి మాత్రమే వాటర్ వస్తుందని మిగతా కుటుంబాలకు వాటర్ అందడం లేదని ప్రజలు తెలియజే శారు. ఎన్నోసార్లు అధికారులకు తెలి యజేసిన కూడా సమస్యను పట్టించు కునే దాఖలు లేవని ప్రజలు తెలి పారు. లక్ష్మీ కాలనీ పంచాయతీలో ఉన్న కందిపాడు గ్రామానికి నేటి వరకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం గాని, దోమల మందు పిచికారి గాని చేయలే దని ప్రజల ఆరోపిస్తున్నారు. విష జ్వరాలు ప్రబలుతున్న కనీసం గ్రామ పంచాయతీ అధికారి వచ్చి సందర్శిం చిన దాఖాలు లేవని ప్రజలు తెలియజే శారు. గత రెండు వారాల నుండి జ్వరాలు వచ్చి ప్రజల ప్రాణాలు కోల్పో తుంటే పంచాయతీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా విడ్డూరంగా ఉందని

మిగతా 2 లో...

## సమీక్షతో సమస్యకు పరిష్కారం

**నియోజకవర్గం పై పాయం మార్క్**

**- ప్రజా పాలనలో ప్రజల సమస్యకు అక్కడే పరిష్కారం**



*పినపాక నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి :*

ఎక్కడా లేని విధంగా పినపాక నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యులు తనదైన స్టైల్లో ప్రజా సమస్యలు వింటూ ఆక్కడికక్కడే పరిష్కారానికి అధికారులను ఆదేశిస్తూ బాధితులకు అండగా నిలుస్తూ తనదైన ముద్రను నియోజకవర్గంపై వేస్తున్నారు. హస్తం అధికారంలోకి వస్తే అస్త వ్యస్థమే అంటూ విష ప్రచారం చేసి

మిగతా 2 లో...

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భ



*భద్రాచలం, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి :*

భద్రాచలం ఐటీడీఏ కార్యాల యంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రా చలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆది వారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుం దని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకా వాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశా లపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

# వివాహ వేడుకకు హాజరైన మాజీఎమ్మెల్యే

## తెలంగాణ రాష్ట్ర అటవి కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు శ్రీ పొదెం వీరయ్య



**చర్ల, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:**

చర్ల మండలం ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో రౌతు నరసింహారావు కుమార్తె జ్యోతి – అరవింద్ వివాహ మహోత్సవంలో పాల్గొన్న నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ మాజీ నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక డి ఏ ప్రకటనతో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

## రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం విచారకరం

## –తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీను



**భద్రాచలం, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:**

ఐదు వాయిదాల కరువు భత్యం(డిఏ) పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక వాయిదాని మాత్రమే విడుదల చేయడం విచారకరం అని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీను అన్నారు . ఆదివారం స్థానిక అంబెడ్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డిఎ విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పడం చాలా బాధాకరం అని అన్నారు .అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పది నెలలుగా ఓపిక పట్టి ఉన్నాం అన్నారు .తదుపరి మరో రెండు వాయిదాలు బకాయి పడడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైందని అన్నారు .వినిమయ ధరల సూచీకకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతుంది. కానీ కొన్నేళ్ళుగా రాష్ట్రంలో ఈ ఆనవాయితీని పాటించటం లేదని అన్నారు . ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పుడు కానుకలుగా ఇస్తున్నట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉందని అన్నారు .ఉద్యోగుల జెఎసితో సిఎం జరిపిన చర్చల అనంతరం కనీసం రెండు వాయిదాల డిఎ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు భావించారని కానీ మాకు మొండి చేయి చూపడం చాలా బాధాకరమని అన్నారు . ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డిఎలకే ఆర్థిక పరిస్థితి ముడి పెట్టడం న్యాయమా అని ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు మూడ్ రమేష్ ,భాస్కర్ ,నాగేశ్వరరావు ,మహేష్ ,నరేష్ ,ప్రసాద్ ,నాగేంద్రబాబు ,రాందాస్ లు పాల్గొన్నారు.

# అందని ద్రాక్షగా వైద్యం...

(మొదటి పేజీ తరువాయి...)

గ్రామ ప్రజలు తెలిపారు. 24 సంవత్సరాల యువతి డెంగ్యూ జ్వరం వచ్చి ప్రాణాలు కోల్పోయిందని గ్రామస్తులు తెలియజేశారు. మంచినీటిని ల్యాబ్ టెస్ట్ కి పంపించి నీటి ద్వారా వ్యాధులు వస్తున్నాయా అనేది నిర్ధారించవలసిందిగా తెలియజేశారు గ్రామస్తులు. గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి రక్త పరీక్షలు గ్రామస్తులకు చేసి ఎందుకు జ్వరం వస్తుందో నిర్ధారించవలసిందిగా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



**గ్రామ పెద్ద మడివి దేవా :**

కందిపాడు గ్రామ పెద్ద మనిషి మడివి దేవా గ్రామంలో విష జ్వరాలు ఉన్నాయి. అధికారులు జర్వలు ఎందుకు వస్తున్నాయో చెప్పడం లేదు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు వస్తే భద్రాచలం తరలిస్తున్నారు సరైన వైద్యం అందడం లేదు. పెద్ద ఆసుపత్రికి పోయిన ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు. గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టి బీచింగ్ పౌడర్ చల్లాలని, దోమల మందు పిచికారి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**గ్రామస్తుడు మడివి కుమార్:**

గ్రామస్తుడైన మాజీ వార్డ్ నెంబర్ మడివి కుమార్ వాతావరణ పరిస్థితుల వల్ల విష జ్వరాలు వస్తున్నాయి. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, రక్త పరీక్షలు చేసి, జ్వరాలు ఎందుకు వస్తున్నాయో తెలియజేయాల్సిందిగా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



**గ్రామస్తులు మడివి ఉంగయ్య:**

నిరంతరం విష జ్వరాలతోభయం



గుప్పట్లో గ్రామస్తులు బిక్కు బిక్కు మంటూ ఆదుకునే వారికోసం ఎదురు చూస్తున్నారని, మంచినీటి ద్వారా వస్తున్నాయని లేదా ఎందుకు జ్వరాలు వస్తున్నాయని అధికారులు నీటిని ల్యాబ్ టెస్ట్ ద్వారా పరిశీలించి జ్వరాలు ఎందుకు వస్తున్నాయో తెలియజేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నా.

# సమీక్షతో సమస్యకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి...)

ఆగమ్యగోచరంలోకి నెట్టిన ప్రతిపక్షాల ఎత్తులను చిత్తు చేస్తూ పంచాయతీల్లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల వద్దకే వచ్చి పరిష్కారం చూపుతుండటం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలనలో ప్రజల వద్దకే వెళ్తూ అధికారులతో సమీక్షా నమావేశాలు ఏర్పాటు చేస్తూ సమస్యలను సంబంధిత అధికారుల పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని ఆదేశిస్తున్నారు.



**అందరు అధికారులు రావాల్సిందే...!**

పినపాక నియోజకవర్గంలో ముందస్తుగా అన్ని మండలాల్లో గ్రామాల్లో ఆయా పంచాయతీ ప్రధాన కూడలి వద్ద సమావేశాలు ఏర్పాటు చేస్తుండగా, అన్ని విభాగాల అధికారులు రావాల్సిందేనంటూ ముందే సమాచారం ఇస్తున్నారు. ఐసీడీఎస్ నుంచి విద్యరంగం, వైద్యరంగం, నీటి పారుదల, మండల పరిషత్ అన్ని విభాగాల అధికారులు హాజరవుతుండటం ముందుగా ప్రగతి నివేదిక వినడం ప్రజా సమస్యలు తెలుసుకోవడం అక్కడికక్కడే పరిష్కారం చూపుతూ పరిష్కారం కానీ వాటిని అక్కడే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలతో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. రేషన్ కార్డులు, సీసీ రోడ్ల నిర్మాణం, ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి 200 యూనిట్ల అమలుతో పాటు 2లక్షల రూపాయల రుణ మాఫీ తదితర సమస్య పిర్యాదులు వస్తుండటంతో వెంటనే ఆక్కడే ఉన్న అధికారులను ఆదేశిస్తూ చిన్న చిన్న పొరపాట్లను నవరించి సంక్షేమ పథకాలు అర్హులైన వారు అందరికీ అమలు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు.



**పెండింగ్ నమస్యలపైనే దృష్టి.....**

నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ నమన్యలు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూ ప్రజల నుంచి ముఖ్య నేతల నుంచి వినతులు విజ్ఞప్తులు స్వీకరిస్తూనే వాటిని హైదరాబాద్లోని మంత్రులను కలుస్తూ.. నిధులు విడుదల చేయిస్తూ నిలిచిపోయిన పనులు పూర్తి కోసం ఇప్పటికే పలుమార్లు కలెక్టర్ దృష్టికి, ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లారు. ప్రాధాన్యత క్రమంలో నియోజకవర్గానికి నిధుల వరద పారించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.

**సమస్యల పరిష్కారంతో సర్వత్రా హర్షం.....**

సౌమ్యుడు స్నేహశీలి, మృదుస్వభావి అయిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడిగా ముద్ర ఉంది. దీంతో పాటు నియోజకవర్గంపై పూర్తి పట్టు ఉండటంతో ప్రధాన సమస్యలు పరిష్కారానికి అడుగులు పడుతున్నాయి. ఎన్నికలకు ముందు వివిధ సమస్యలను స్థానిక ప్రజల ద్వారా విన్న పొంగులేటి కి కూడా నియోజకవర్గంలో పట్టు ఉండడంతో.. పాటు ఇక్కడి ప్రజలతో మంచి సత్సంబంధాలు నెలకొన్నాయి. దీంతో పలు ముఖ్యమైన ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో పైలెట్ ప్రాజెక్టుగా పినపాక నియోజకవర్గం ఉండటం విశేషం. సమీక్షా సమావేశాలతో దాదాపు ప్రజల సమస్యలు పరిష్కారం చూపుతుండటంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన సమస్యలు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న రోడ్లు నిర్మాణాలు, పులుసుబొంత ప్రాజెక్ట్, వట్టి వాగు తో ఇంటిగ్రేటెడ్ కళాశాల, వంటి సమస్యల పరిష్కారానికి అడుగులు పడుతున్నాయి. ఏజన్సీ గ్రామాల్లో అభివృద్ధి బాట పడుతున్నాయి. ఆ దిశగా నిధులు విడుదల అవుతుండటం సమావేశాల్లో హామీలు ఇస్తూ పనులకు నిధులు మంజూరు చేయిస్తుండటం వల్ల పార్టీ క్యాడర్లోనూ కొత్త జోష్ నెలకొంది.

# పొంగులేటి జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**భద్రాచలం, అక్టోబర్ 27 ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం పురస్కరించుకుని భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో ప్రసూతి విభాగంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పండ్లు పంపిణి చేసారు .అనంతరం అయన మాట్లాడుతూ ఆపద లో ఉన్న వారికి సహాయం చేసే గొప్ప గుణమున్న నాయకుడు పొంగులేటి అని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సరేళ్ల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలుసు నాగసతీష్, మాజీ గ్రంథాలయం చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, నాయకులు అరికెల తిరుపతిరావు, సరెళ్ల వెంకటేష్, బీసీ నాయకులు



రాగం సుధాకర్, రాసమళ్ల రాము, గాడి విజయ్, భాను, జయంత్, మాలమహానాడు నాయకులు అల్లాడి పాల్ రాజ్ , దేగల శివ, భూక్యా నరసింహ, రవి, మల్లి, వంశీ, శ్రీనులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

## – అధ్యక్ష, కార్యదర్శులుగా పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి, గుర్రం రవి ఏకగ్రీవ ఎన్నిక



**బూర్గంపహాడ్, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** మండలంలోని బూర్గంపహాడ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఆదివారం సారపాక లోని బూర్గంపాడు ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ & వెల్ఫేర్ కార్యాలయం నందు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గంలో గౌరవ సలహాదారులుగా తాళ్లూరి. శ్రీహరిబాబు ఎన్ టివి గౌరవ అధ్యక్షులుగా కుందురు. శ్రీనివాసరెడ్డి (6 టివి), అధ్యక్షులుగా పోతిరెడ్డి. వెంకటరమిణారెడ్డి సాక్షిటివి ,ప్రధాన కార్యదర్శిగా గుర్రం రవి హెచ్ఎంటీవీ, ఉపాధ్యక్షులుగా మర్రి సాంబారెడ్డి ప్రైమ్ 9 ,మూల వెంకట రమణారెడ్డి రాజ్ న్యూస్, కోశాధికారిగా వినోద్ నాయక్ 99 టివి ,సహాయ కార్యదర్శిగా మారం. తిరుమ లరెడ్డి ప్రింట్ మీడియా, ఆర్గనైజేషన్ సెక్రటరీగా కోటా రమేష్, కార్యవర్గ స భ్యులుగా ఆవుల వెంకటరెడ్డి బిఆర్కె న్యూస్ చేతులశ్రీనివాస్‌రావు ప్రజాజ్యోతి ప్రింట్ మీడియాయుగంధర్‌రెడ్డిసిటీకేబుల్ క్రాంతికుమార్‌న్యూస్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

# గుమ్మడి మహేష్ హత్య దారుణం... చంద్రయ్య దొర



**గుండాల, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి**

గుమ్మడి మహేష్‌హత్య దారుణమని దోషులను కఠినంగా శిక్షించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర అన్నారు ఆదివారం గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గార్ల మండలం సీతంపేట గ్రామంలో చిరు ఉద్యోగి మహేష్‌ను తన ఇంట్లోనే దారుణంగా హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు గంధసిరి మంజుల ఆమె భర్త మరి కొంతమంది కలిసి గుమ్మడి మహేష్‌ను హత్య చేసి ఉంటారని వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు గంధసిరి మంజుల కుటుంబంతో గుమ్మడి మహేష్‌కుటుంబం చాలా కలివిడిగా ఉంటూ చాలా సంతోషంగా ఉండేవారని ఇద్దరి మధ్య జరిగిన చిన్న సమస్యతో మహేష్ను చంపడం చాలా దురదృష్టకరమన్నారుచిరు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మహేష్ కుటుంబాన్ని ఆదుకొని కుటుంబానికి భరోసా కల్పించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తాటి వెంకటేశ్వర్లు శ్రీనూక సీతయ్య కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి




**చంద్రుగొండ, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చిన విధంగానే పింఛన్ తో పాటు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు సాగుభూమి ఇవ్వాలని, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్నవారిపై పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరి కోటి వెంకట్రావు ,సత్యనారాయణ, వెంకన్న, బద్రు, కిషన్, భీముడు ,వీరన్న, చిరంజీవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రామయ్య నిత్యకల్యాణం

**భద్రాచలం, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. స్వామివారి నిత్య కల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోకంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.



# ఆన్లైన్ సర్వీసెస్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక




**టేకులపల్లి, అక్టోబర్27, ప్రజాజ్యోతి:** మండలంలోని ఆన్లైన్ సర్వీసెస్ సొసైటీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టేకులపల్లిలో ఆన్లైన్ సర్వీసెస్ సొసైటీ సభ్యులతోసమావేశం నిర్వహించిసొసైటీ అధ్యక్షుడిగా తోటకూరి సందీప్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కటకోజుల సురేష్, కార్యదర్శిగా అన్నారపు సుధీర్, జాయింట్ సెక్రటరీగా పాలిత్య జుమ్మిలాల్ , కోశాధికారిగా రాయల కిషోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మాలోత్ సంతోష్, ధరావత్ సాయి కృష్ణ, ధారావత్ దేవేందర్, బానోత్ వినోద్ కుమార్, సలహాదారులుగా కేశ వేణుగోపాలరావు, లీగల్ అడ్వైజర్ గా వెళ్ళదండి రామకృష్ణను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మాలమహానాడు18 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**బూర్గంపాడు, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంక్ష, తెలంగాణ మాలల ఉనికి వెరసి 2006 అక్టోబర్ 27తేదీన జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరు నాగారం కేంద్రంగా పురుడు పోసుకున్న తెలంగాణ మాల మహానాడు అంచలంచెలుగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి.సుధాకర్ ఆధ్వర్యంలో నేడు జాతీయ మాల మహానుడిగా విస్తరించిందని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు తెలిపారు. బూర్గంపాడు మండలంలోని కృష్ణ సాగర్ గ్రామంలో తెలంగాణ మాల మహానాడు 18వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా కేకు కట్ చేశారు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టి శ్రీనివాసరావు పిల్లి రవివర్మ మాట్లాడుతూ దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ, మాలల అస్తిత్వమే లక్ష్యంగా బుద్ధుడు, పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకువెళ్లడంలో సైనికుల పనిచేస్తున్నారని తెలియజేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉసిల్ల రాజేష్ తాటి రవికుమార్ గుర్రం సురేష్ తాటి సుధాకర్ పోతుల సాంబశివరావు మేడి బాలకృష్ణ కాకర్ల పండు పోగుల వంశి సల్వాది యశ్వంత్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన బాలిక



**చంద్రుగొండ, అక్టోబర్27, ప్రజాజ్యోతి:** వ్యవసాయపనులకు వెళ్లిన బాలికను పాము కరిచిన సంఘటన మండల పరిధిలోని తిప్పనపల్లి పంచాయతీ మహమ్మద్ నగర్ లో చోటుచేసుకుంది. వ్యవసాయ కూలి పనుల నిమిత్తం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన సయ్యద్ వలి కుమార్తె సైదులు గ్రామస్తులతో కలిసి ఆటోలో వెంకటాయ తండా గ్రామానికి వెళ్ళింది ఈ క్రమంలో వ్యవసాయ పనుల్లో పత్తి చేలో పత్తి తీస్తుండగా పాము వహీదా కాలిపై కాటు వేసింది. వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించడంతో 108 వాహనంలో చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పత్తికి గిట్టుబాటు ధర రూ.10వేలు ప్రకటించాల్సిందే

### వల్లమల్ల చందర్ రావు



**జూలూరుపాడు, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి**

పత్తి కి గిట్టుబాటు ధర 10వేలు ప్రకటించాల్సిందే అని సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్ల మల్ల చందర్ రావు అన్నారు ఉమ్మడి జిల్లా వ్యాప్తం గావేల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు అని అన్నారు. కానీ ప్రతి యేటా గిట్టుబాటు ధర రాక రైతులు నష్ట పోతున్నారు ఒక వైపు ప్రకృతి వైపరిత్యం, మరో వైపు ప్రభుత్వం నుండి మద్దతు ధర రాక మార్కెట్ లో దళారుల చేతులో మోసపోవడం తో రైతులు నష్టపోతు అప్పుల పాలు అవుతున్నారు. పంటలువేసే తొలకరిలో సరైన వర్షాలు లేక విత్తనాలు మొలవక నష్టపోయారని మళ్ళీ వేసిన తరువాత మొక్కలు మొలిసి మంచిగా పుతపిందెల సమయంలో అధిక వర్షాలకు మొత్తం రాలి పోవడం తో రైతులకు కన్నీళ్లు తప్ప ఏమి మిగలేదని ఒక వైపు ఎరువుల పురుగు మందుల ధరలు భారీ స్థాయిలో. కూలీల, రేట్లు కూడా పెరగటంతో ఏమి చేయాలో దిక్కుతూచని పరిస్థితు లలో నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు మరో వైపు కోతుల బెడదా ఎటు చుసిన రైతులకు నష్టం తప్ప మిగిలింది ఏమి లేదని అన్నారు మార్కెట్ లో పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు తేమ శాతం పేరుతొ మార్కెట్ రేటుకు వెయ్యి నుండి పదిహేను వందల తేడాతో కొనుగోలు చేస్తూ రైతులను దండు కుంటున్నారని అన్నారు పంటను అమ్మాలన్న అమ్మబోతే అడివి కొనబోతే కొరివి అన్న చందంగా రైతులు పంటలకోసం తెచ్చిన పెట్టుబడి రాక, వడ్డీలకు తెచ్చిన అప్పులు తీరక చావులే శరణ్యం అవుతున్నాయని అన్నారు ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి సహాయం రాక ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ రాక ప్రభుత్వం ఇస్తానని చెప్పిన రైతు భరోసా కూడా ఇప్పటి వరకు అందకపోవటంతో రైతులు అగ్రహాంతో రగి లిపోతున్నారు కాబట్టి రైతులకు ఏ విదంగా చుసిన గిట్టుబాటు కావడం లేదు కాబట్టే పత్తి కి పది వేలు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

# హమాలీల కూలీల రేట్లు వెంటనే పెంచాలి

### యూనియన్ నాయకులు డిమాండ్



**టేకులపల్లి, అక్టోబర్27, ప్రజాజ్యోతి:**

మండలంలో హమాలీ కూలీ రేట్లు పెంచాలని జరిగిన చర్చలు విఫలమైనందున సమ్మె చేస్తున్నామని యూనియన్ నాయకులు తెలియపచారు.ఈ సందర్భంగా ఆదివారం జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడేమెక్రసి చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి బి.ఊక్లా,న్యూడేమెక్రసి జిల్లా నాయకులు బి.హర్జ్య,సిపిఎం జిల్లా నాయకులు ఆర్.శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల ప్రకారం కూలీ రేట్లు పెంచాలని గత రెండు ధపాలు గా2020,2022 సంవత్సరం లో గత రెట్లు పై 9శాతం పెంచుకున్నాము వారు వ్యక్తం చేశారు.అదే విధంగా ఈ సంవత్సరం కూడా పెంచాలని డిమాండ్ చేశాం కానీ ఈ సంవత్సరం రేట్లు పెంచుటకు అంగీకరించకుండా వ్యాపారస్తులు వెళ్లిపోయారు అని ఆరోపించారు.ఈ సందర్భంగా కార్మికులు అందరూ 9 శాతం పెంచే వరకు సమ్మెలో కొనసాగుతున్నారు అని వారు అన్నారు. కాయ కష్టంచేసి వ్యాపారుల లాభాలు మొదటగా ఉండేవారు హమాలీలని వారు ఆరోపించారు. అయితే ఎంత సంపన్నులైనా హమాలీలు లేనిది వ్యాపారం చేయలేరని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అర్థం చేసుకొని వ్యాపారస్తులందరూ కలిసి హమాలీలకు న్యాయం చేయాలని, మద్దతు ధరణి కల్పించాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ ముఠా మేస్రీలు బొడ.మంచా,భూక్య బాలాజీ,భూక్య.దళ్ సింగ్ , ప్రగతిశీల యువ జన సంఘం పివైఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్, న్యూడేమెక్రసి మండల నాయకులు భూక్య. నర్సింగ్ ,నాగేశ్వరరావు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఉద్యోగులను అభినందించిన జీఎం





**ఇల్లందు, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో బదిలీ వర్క్ నుండి జనరల్ మజ్దూర్ గా పదోన్నతి పొందిన ఉద్యోగులను ఆదివారం ఏరియా జియం జాన్ ఆనంద్ అభినందించి పదోన్నతి పత్రాలను అందజేశారు. జియం మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న మొత్తం 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను కూడా విడుదల చేశారని తెలిపారు. సంస్థలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ సంవత్సరం లో భూగర్భ గనుల్లో 190రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారని పేర్కొన్నారు. అందులో భాగంగా ఇల్లందు ఏరియాలో పని చేస్తున్న 9 మంది ఉద్యోగులు జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. అలాగే గైర్హాజరీలు చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడిన తర్వాత కంపెనీ కల్పించే అనేక అదనపు అవకాశాలు, సౌకర్యాలను పొందే వీలుంటుందని తెలిపారు. ముఖ్యంగా అంతర్గత ఖాళీలను భర్తీ చేసే సమయంలో వీరికి అవకాశం లభిస్తుందని, సింగరేణిలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇదొక తొలిమెట్టుగా భావించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఎన్విరాల్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, సిహెచ్.పి ఇంచార్జ్ క్రిస్టఫర్, పిట్ సెక్రటరీలు లచ్చిరాం, యాదగిరి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

### వేతనాలు పెంచే విషయంలో జాప్యం వద్దు

### కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### 2013 హెచ్ పి సి వేతనాలైనా 22 జీవోకు గెజిట్ ఇవ్వాలి

### టియుసిఐ షేక్ యాకుబ్ షావలి, పాయం వెంకన్న డిమాండ్




**టేకులపల్లి, అక్టోబర్27, ప్రజాజ్యోతి:**

మండలంలోని కెఓసి పిఓ కార్యాలయం ఆవరణలో కాంట్రాక్ట్ కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద నిర్వహించన సమావేశంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, యూనియన్ అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(టియుసిఐ) రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు 2017లో పెంచారని గత ఏడు సంవత్సరాల కాలంలో కార్మికుల జీతాలు పెంచలేదని వారు ఆరోపించారు.గత పది సంవత్సరాలు పరిపాలన చేసిన కేసీఆర్ అన్ని రకాల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచి సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులేరని అబద్ధాలు మాట్లాడిన కెసిఆర్ కి సింగరేణిలో తగిన గుణపాఠం కాంట్రాక్టు కార్మికులు చెప్పారన్నారు. ప్రజా పాలన అందిస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలం కావస్తుంది, కాంట్రాక్ట్ కార్మికులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేతనాలు పెంచుతారని గంపెడాశతో ఎదురుచూస్తున్నారని కాలయాపన చేయకుండా వెంటనే సింగరేణిలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. 2012 నవంబర్లో, 8వ, వేతన ఒప్పందం చర్చల్లో, కోల్ ఇండియా వేతన ఒప్పందం హైపవర్ కమిటీ వేతనాలైనా జీవో నెంబర్ 22 కు గెజిట్ చేసి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జలుపుల సుందర్,మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, ధ్రువ కుమార్,యాకబ్ పాషా,సైదులు,వేణు, రామ్ కుమార్,వెంకటేశ్వర్లు, సత్యనారాయణ,బాలు,నరేష్‌రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం





**ఆళ్ళపల్లి, అక్టోబర్ 27, ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలో ఇండియన్ ఆప్టికల్స్ వారిచే ఉచిత కంటి పరీక్ష శిబిరం ఆదివారం స్థానిక హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరానికి మండల కేంద్రంలోని సుమారు 200 మంది పరీక్ష చేయించుకుని వారికి సరైన మందులు కళ్ళజోళ్ళు అవసరం ఉన్నవారికి సగం ధరకే కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటి వైద్యులు ఎం నాగలక్ష్మి, సిబ్బంది ఉమర్ ,కోటి, వంశీ , అలీం తదితరులు పాల్గొన్నారు.